
కవాడిగూడ శివాజీచౌక్‌లో శివాజీయువజన సంఘం భాగ్యన గర్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు


దోమలగూడ అడ్వకేట్స్ కాలనీలో గణనాథుడుకి పూజలు నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు


కవాడిగూడ తాళ్లబస్తీలో హోమం చేస్తున్న గోల్డెన్ స్టార్ అసోసియేషన్ ప్రతినిధులు


బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు


బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిద్దీ రాంబాబు, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

గణనాథుడికి ఘనంగా పూజలు

- వైభవంగా వినాయక ఉత్సవాలు ప్రారంభం
- పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్లు
- ఎన్‌టీఆర్ స్టేడియంలో నిమజ్జన పాండ్స్ ఏర్పాటు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వివిధ రూపాల్లో గణనాథుడు కొలువైనాడు. వినాయక నవరాత్రి ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. శ్రీసిద్ధివినాయకస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఆయన సతీమణి పద్మ దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. ముషీరాబాద్ శక్తియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడికి మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పూజలుచేశారు. అంబర్‌పేట బూర్జుగల్లీలోని శ్రీహనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు విజయ్‌కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, యాకర అమృత, వివిధ పార్టీల నాయకులు పూజలు చేశారు. మరోవైపు ఎన్‌టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పోర్టబుల్ పాండ్స్, నీటి కొలనులలో మూడు ఫీట్ల నుంచి 6 ఫీట్ల ఎత్తుగల విగ్రహాలను నిమజ్జనం చేయొచ్చని సికింద్రాబాద్ జోనల్ కమిషర్ రవికిరణ్ తెలిపారు.

- ముషీరాబాద్/అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి)


అందరినీ ఆకట్టుకుంటున్న ముషీరాబాద్ చౌరస్తా సమీపంలో వినాయక మండపం


భక్తులను ఆకట్టుకుంటున్న నల్లకుంట డివిజన్‌లోని రత్నానగర్ బస్తీలో ఏర్పాటు చేసిన గణనాథుడు


సిద్ధివినాయకస్వామికి ప్రత్యేకపూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు


బాపూజీనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన బీఆర్‌ఎస్ ముషీరాబాద్ సీనియర్ నాయకుడు డి.శివముదిరాజ్, బాలు తదితరులు


శివాలయం చౌరస్తా వద్ద గణనాథునికి పూజలు చేసిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు రెబ్బరామారావు, జమాల్‌పురినందు, రాజ్‌కుమార్, సత్యనారాయణ


కవాడిగూడ తాళ్లబస్తీలో మట్టి వినాయకులను పంపిణీ చేసిన హైదరాబాద్ జిందాబాద్ కార్యవర్గ సభ్యులు


లక్ష్మీగణపతి ఆలయానికి 25 కిలోల లడ్డూను తీసుకొస్తున్న మాజీ చైర్మన్ బీఎన్ శ్రీనివాస్‌యాదవ్

పాండ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- సికింద్రాబాద్ జోనల్ కమిషర్ రవి కిరణ్


పాండ్స్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జోనల్‌కమిషనర్ రవికిరణ్, డీఎంసీ రామానుజులురెడ్డి

కవాడిగూడ: గణేష్ ఉత్సవాల్లో భాగంగా పూజలు అందుకున్న వినాయక విగ్రహాలను ఎన్‌టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన పోర్టబుల్ పాండ్స్‌లో నిమజ్జనం చేసుకోవాలని సికింద్రాబాద్ జోనల్‌కమిషనర్ రవికిరణ్ సూచించారు. ఈ పాండ్స్ పనితీరును ఆయన ముషీరాబాద్ నియోజకవర్గం సర్కిల్ 15 డీఎంసీ రామానుజులు రెడ్డి, హెల్త్ అధికారి ప్రవీణ, మునిసిపల్ డీఈ సన్ని, ఏఈ వినోద్‌తో కలిసి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పోర్టబుల్ పాండ్స్‌లో ఒకటి నుంచి మూడు ఫీట్ల ఎత్తు గల వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయవచ్చన్నారు. అదేవిధంగా మరో వైపు ఏర్పాటు చేసిన కొలనులో ఒకటి నుంచి 6 ఫీట్ల గణేశ్ విగ్రహాల వరకు నిమజ్జనం చేయవచ్చని తెలిపారు. ఎన్‌టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన నీటి కొలనులను ఉపయోగించుకొని స్థానిక భక్తులందరూ తమ ఇళ్లలో అపార్ట్‌మెంట్‌లలో ఏర్పాటు చేసిన వినాయకులను నిమజ్జనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ వినోద్, వర్కు ఇన్‌స్పెక్టర్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండప నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి


నిర్వాహకులతో మాట్లాడుతున్న సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి, సీఐ రాంబాబు

ముషీరాబాద్: గణేష్ మండప నిర్వాహకులు మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవలి సూచించారు. గురువారం ముషీరాబాద్‌లోని శక్తియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని ముషీరాబాద్ సీఐ రాంబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులతో డీసీపీ మాట్లాడారు. రాత్రి సమయాల్లో మండపాల వద్ద తప్పనిసరి ఉండాలని, రిజిస్ట్రార్ బుక్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భజన భక్తి గీతాలు తప్ప ఇతర పాటలు పెట్టవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జెనిగె శ్రీనివాస్ యాదవ్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకఫోర్స్ పర్యవేక్షణలో ఉత్సవాలు

చిక్కడపల్లి: చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటైన వినాయకమండపాల వద్ద బందోబస్తు, ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఫోర్స్‌ను రప్పించారు. స్థానిక సిబ్బందితోపాటు ప్రత్యేకఫోర్స్‌కు పలు సూచనలు చేసిన ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, వారికి కేటాయించిన ప్రాంతాలకు పంపించారు.


కాచిగూడలో పూజలు చేస్తున్న అధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి రవిప్రసన్న, కోశాధికారి రాజేశ్వర్‌రావు


చెన్నారెడ్డి నగర్ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో గణేష్ విగ్రహానికి పూజలు చేస్తున్న బీజేపీ డివిజన్ నేతలు


అంబర్‌పేటలోని పటేల్‌నగర్ ప్రసన్నాంజేయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు


శక్తియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడికి పూజలు చేస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్


నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత ఆధ్వర్యంలో బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు


భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి గోల్నాక డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ


శ్రీహనుమాన్ దేవాలయంలోని గణనాథుడి పూజలో మాజీ ఎంపీ వీహెచ్, కార్పొరేటర్ పద్మ


హరినగర్‌లో శివశంకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన వినాయకుడు


రాంనగర్ చర్చి గల్లీలో టీమ్ ఎస్ఎస్‌వై అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్ధనారీశ్వరీ గణనాథుడు వద్ద నిర్వాహకులు


బాగ్‌లింగంపల్లిలో గణనాథుడి పూజలో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి తనయుడు దేవేందర్‌రెడ్డి తదితరులు


కాచిగూడ చెప్పల్ బజార్‌లో హిందూ వారియర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని ఆపరేషన్ సిందూర్ ఎస్-400 మిసైల్ ఆకారంలో గణనాథుడు


మయూరి సాంస్కృతిక సమైక్య సంస్థ ఆధ్వర్యంలోని గణనాథుడు


తన నివాసంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు


చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడి పూజలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత నాగేష్ ముదిరాజ్, అధ్యక్షుడు విష్ణు ముదిరాజ్ తదితరులు


ఫ్రెండ్స్ కాలనీలో గణేష్ మండపం వద్ద మురుగునీటి తొలగింపును పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నేత


గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గోపూజలో భక్తులు, నిర్వాహకులు


రాంనగర్ రామాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజలో ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద్, సభ్యులు

బీసీల యుద్ధభేరి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ


బీసీల యుద్ధభేరి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ.కోదండరాం

బర్కత్‌పుర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 31న రవీంద్రభారతిలో నిర్వహించే బీసీల యుద్ధభేరి మహాసభ వాల్ పోస్టర్‌ను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీ గురువారం వేర్వేరుగా ఆవిష్కరించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణ తెలిపారు. వారిని ఈ మహాసభకు ఆహ్వానించినట్లు తెలిపారు.

టీజీటీబీపీఎస్ఎస్ఏ అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్

రాంనగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ టెస్ట్‌బుక్ ప్రెస్ సూపర్‌వైజరీ స్టాఫ్ అసోసియేషన్(టీజీటీబీపీఎస్ఎస్ఏ) అధ్యక్షుడిగా సిరిగిరి కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. గురువారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాగ్‌లింగంపల్లిలో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ టెస్ట్‌బుక్ ప్రెస్‌లో పనిచేస్తున్న సూపర్‌వైజరీ స్టాఫ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

అరెస్ట్ వారెంట్ పేరిట వృద్ధుడికి బెదిరింపు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): 'మీకు మానవ అక్రమరవాణా గ్యాంగుతో సంబంధాలున్నాయి. అరెస్ట్ వారెంట్ వచ్చింది' అని ఓ వృద్ధుడిని భయపెట్టిన సైబర్ నేరగాళ్లు అతని నుంచి రూ.33.40 లక్షలు వసూలు చేశారు. బోయినపల్లికి చెందిన వృద్ధుడి(73)కి జూలై 25న ఓ సైబర్ నేరగాడు ఫోన్ చేసి తనను తాను కర్నాటక క్రైం బ్రాంచ్ అధికారి గౌరవ్ సారథిగా పరిచయం చేసుకున్నాడు. మానవ అక్రమరవాణా కేసులో 'మీ ఆధార్ కార్డు ఆధారంగా బ్యాంకు ఖాతాల వినియోగం జరిగింది. మీపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది' అని భయపెట్టాడు. అందుకు సంబంధించి నకిలీ పత్రాలు చూపి, విచారణ పూర్తయ్యే వరకు ఎవరితో మాట్లాడవద్దని ఆదేశించాడు. తర్వాత వీడియోకాల్‌లో మాట్లాడిన సైబర్ నేరగాడు దయానాయక్‌గా పరిచయం చేసుకుని ఫండ్ వెరిఫికేషన్ అంటూ రూ.15 లక్షలు ఆర్‌బీఐ ఖాతాలకు బదిలీ చేయాలని సూచించాడు. తర్వాత పలు కారణాలు చూపుతూ పలుమార్లు డబ్బు బదిలీ చేయించుకున్నాడు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత డబ్బు మీ ఖాతాలో జమ చేస్తామని చెబుతూ ఆగస్టు 8 వరకు పలు దఫాలుగా రూ.33.40 లక్షలు వసూలు చేశాడు. డబ్బు ఎప్పుడు రీఫండ్‌చేస్తారని ప్రశ్నించగా, అతను స్పందించడం మానేశారు. దాంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైంలో ఫిర్యాదు చేశాడు.

కిలిమంజారో ఆధిరోహకుడికి సహకరిస్తాం: స్పీకర్, ఎంపీ



అలుగడ్డ మనీష్‌యాదవ్‌ను సన్మానిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్

రాంనగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఆఫ్రికా ఖండంలోని అతి పెద్ద కిలిమంజారో పర్వతాన్ని ఆధిరోహించిన నగరంలోని బాగ్‌లింగంపల్లికి చెందిన పర్వత ఆధిరోహితుడు అలుగడ్డ మనీష్‌యాదవ్‌కు ప్రభుత్వపరంగా సహకారం అందించేందుకు కృషి చేస్తామన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపీ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. మనీష్‌యాదవ్‌ను గురువారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున సత్కరించి అభినందించారు. మనీష్‌యాదవ్ తీసుకువచ్చిన ఈ విజయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పర్వత ఆధిరోహకులకు సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌యాదవ్, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముందు చెత్త డంపింగ్


లలితానగర్‌లోని ఇంటి ముందు చెత్త పోసిన దృశ్యం

రాంనగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): అడిక్‌మెట్ డివిజన్‌లోని లలితానగర్ ప్లాట్ నెంబర్ 62 పక్కన గల ఇంటి 1-9-485/13/10/1 ముందే జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఓపెన్ చెత్త డంపింగ్ పెట్టడం వల్ల ఆ ఇంటితోపాటు పక్క కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే ఇక్కడ చెత్త వేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, సీనియర్ సిటిజన్ మధురాజ్‌సింగ్ గురువారం ముషీరాబాద్ సర్కిల్ డీఎంసీ రామానుజులరెడ్డి, ఏఎంహెచ్‌వో డాక్టర్ ప్రవీణకు వినతిపత్రం అందజేశారు. వెంటనే చర్యలు తీసుకుంటామని, ఈ మేరకు ఏఎంహెచ్‌వో డాక్టర్ ప్రవీణను ఆదేశించినట్లు డీఎంసీ రామానుజులరెడ్డి తెలిపారు.

- ప్రమాదకర ఇంటిని కూల్చివేయాలి



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బాగ్‌లింగంపల్లి నుంచి చిక్కడపల్లి వెళ్లే రోడ్డులో ఇంటి నెంబర్ 1-8-401, 402 వర్షానికి తడిసి కూలిపోయే ప్రమాదం ఉంది. దీంతో ఈ మార్గం నుంచి వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే ఈ భవనాన్ని కూల్చివేయాలని పలువురు వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి

'9వ లగోరి'లో తెలంగాణ ద్వితీయం


లగోరి చాంపియన్‌షిప్‌లో తెలంగాణ పురుషులు, మహిళా విభాగంలో ద్వితీయ స్థానం విజేతలను సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

నల్లకుంట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలో చిప్లను నగరంలో ఈ నెల 22, 23, 24వ తేదీలలో జరిగిన 9వ లగోరి చాంపియన్‌షిప్ ఆటల పోటీల్లో తెలంగాణ పురుషులు, మహిళా విభాగంలో ద్వితీయ స్థానం నిలిచింది. ఈ పోటీల్లో దేశంలోని 22 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ మేరకు గురువారం హైదర్‌గూడలో విలేకరులతో తెలంగాణ రాష్ట్ర లగోరి అసోసియేషన్ కార్యదర్శి పి.నవీన్‌కుమార్, కోచ్ ఎం.విశాల, కె.సచిన్, మహిళావిభాగం నవనీత, ఒకినావా మార్షల్ ఆర్ట్స్ (కరాటే) సీనియర్ మాస్టర్ శ్రీధర్, మాస్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. ఈ పోటీల్లో విజేతలైన క్రీడాకారులను అసోసియేషన్ పక్షాన సత్కరించి, అభినందించినట్లు వారు తెలిపారు.

ఎస్‌సీఆర్‌లో మెడికల్ సర్టిఫికెట్ జారీ స్కాం

- సికింద్రాబాద్ డాక్టర్‌కు రూ.లక్ష లంచం ఎర
- ముగ్గురిపై సీబీఐ కేసు నమోదు

హైదరాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సీఆర్) పరిధిలో మెడికల్ సర్టిఫికెట్ల స్కామ్ వెలుగు చూసింది. ఈ విషయమై ముగ్గురు వ్యక్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) కేసు నమోదు చేసింది. విజయవాడ సీనియర్ ప్యాసింజర్ మేనేజర్ ఒంటిపూడి శివనాగప్రసాద్‌కు జారీ చేయాల్సిన మెడికల్ సర్టిఫికెట్‌ను సికింద్రాబాద్-లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణ పెండింగ్‌లో పెట్టారు. ఈ సంగతి తెలుసుకున్న విజయవాడ రైల్వే ఆస్పత్రి ఆఫీసు సూపరింటెండెంట్ హస్మత్ అలీ బావమరిది షేక్ రసూల్ రంగంలో దిగాడు. నాగప్రసాద్‌కు మెడికల్ సర్టిఫికెట్ క్లియర్‌చేయిస్తే రూ.లక్ష వస్తాయని రసూల్ తన బావకు చెప్పడంతో, తాను డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో మాట్లాడుతానని, ఆ డబ్బు తేవాలని అతను సూచించాడు. దాంతో నాగప్రసాద్ నుంచి రసూల్ ఆ మొత్తాన్ని సేకరించాడు. ఈ విషయం తెలిసిన డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణ సమాచారాన్ని సీబీఐకి చేరవేశాడు. ఈ నెల 26న హస్మత్‌అలీ, రసూల్, నాగప్రసాద్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని సీబీఐ అధికారులు తెలిపారు.

భారత్‌కు బంగారు, కాంస్య పతకాలు



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరుగుతున్న 6వ ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో భారత్ బంగారు, కాంస్య పతకాలను దక్కించుకుంది. ఈ నెల 30 వరకు జరిగే ఈ పోటీల్లో భారత్ తరఫున పాల్గొన్న హైదరాబాద్ వాసి కొడవలి తనిష్క్ మురళీధర్ నాయుడు 25 మీటర్ల రేంజ్‌లో బంగారు, కాంస్యం పతకాలు గెలుపొందాడు.

బీజేపీ సీనియర్ నేత ఆకుల సురేందర్ మృతి


అకుల సురేందర్(ఫైల్)

చిక్కడపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): బీజేపీ గాంధీనగర్ డివిజన్ మాజీ ప్రధానకార్యదర్శి, సీనియర్ నేత ఆకుల సురేందర్(51)గురువారం తెల్లవారుఝామున మృతిచెందారు. స్వల్ప అనారోగ్యంతో ఉన్న ఆయన హఠాన్మరణంతో ఆయన ఉన్న జవహర్‌నగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సురేందర్ కుమారుడు అభిషేక్‌ను ఫోన్‌లో పరామర్శించి, సంతాపం వ్యక్తంచేశారు. బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ కార్యవర్గసభ్యుడు పూసరాజు, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, నేతలు శివాజీ, బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాసరావు, ముఠా జైసింహ తదితరులు సురేందర్ భౌతికకాయానికి నివాళులర్పించారు.